ప్రజాశక్తి
మంగళవారం 16 జులై 2024
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు





ఎస్‌పి కృష్ణకాంత్ బాధ్యతలు స్వీకరణ

ప్రజాశక్తి-నెల్లూరు : ఎస్‌పిగా జి.కృష్ణకాంత్ సోమవారం నగరంలోని ఎస్‌పి కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. సాధారణ బదిలీలలో భాగంగా కర్నూల్ నుంచి జిల్లాకు విచ్చేశారు. ఎస్‌పిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 100 రోజుల గంజాయి నిర్మూలన విధానంలో భాగంగా జిల్లాలో పరిస్థితులకు అనుగుణంగా ప్రత్యేక ప్రణాళికలు రూపకల్పన చేస్తామన్నారు. మహిళలపై జరిగే నేర నిర్మూలన, మహిళా సమస్యల పరిష్కారానికి అధికప్రాధాన్యం ఇస్తామని శాంతి భద్రతల పరిరక్షణ, నేర నియంత్రణ, ట్రాఫిక్ తదితర సమస్యలపై ప్రధానంగా దృష్టి సారించి కార్యాచరణ రూపకల్పన చేస్తామన్నారు. అనంతరం సబ్ డివిజన్, సర్కిల్ పోలీసు అధికారులు, ఎస్.బి., డీసీఆర్ బీ, పోలీసు కార్యాలయ సిబ్బంది, అన్ని విభాగాల అధి కారులు, సిబ్బంది, తదితరులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.



బాధ్యతలు స్వీకరించిన ఎస్‌పి కృష్ణకాంత్

మత సామరస్యానికి ప్రతీక 'రొట్టెల పండుగ'..!

○రేపటి నుంచి ఐదు రోజులు
○పటిష్ట ఏర్పాట్లు, అడుగడుగునా నిఘా
○20 లక్షల మంది వస్తారని అంచనా

కుల, మతాలకు అతీతంగా మతసామరస్యానికి ప్రతీకగా నిలిచే ఈ పండుగకు నెల్లూరు బారాషాహీద్ దర్గా, స్వర్ణాల చెరువు ముస్తాబైయింది. నేటి నుంచి ఐదు రోజులు జరిగే ఈ పండుగకు అధికారులు సర్వం సిద్ధం చేశారు. మంత్రి పి. నారాయణ, ఎంఎల్ఎ శ్రీధర్‌రెడ్డి, కలెక్టర్, ఎస్‌పి. దగ్గరుండి ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు. ప్రభుత్వం మారడంతో ఈ పండుగను ప్రతిష్టాత్మకంగా నిర్వహించడానికి టిడిపి నేతలు సిద్ధమయ్యారు. గత ఏడాది రాజకీయ విబేధాలతో కొంత ఇబ్బందులు తలెత్తాయి. నేడు కలెక్టర్, ఎస్‌పి ఇద్దరు కొత్తవారు మున్సిపల్ కమిషనర్ బదిలీపై వెళ్లారు. అధికారులు ఎలాంటి ఏర్పాట్లు చేస్తారో చూడాలి. గతం కన్నా భక్తులు నిర్వహణ చూడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. వర్షాలు ప్రారంభం కావడంతో యాత్రికులు కొంత ఇబ్బందులు పడే అవకాశాలు కనిపిస్తున్నాయి. నూతన దర్గా కమిటీ ఏర్పాట్లు చేశారు. ఉన్నతాధికారులు కొత్త వారుగా సాగుతోన్న ఈ పండుగపై అందరి దృష్టి పడింది. రాష్ట్ర ప్రభుత్వం దీనిని రాష్ట్ర పండుగగా నిర్వహిస్తోంది. ఐదు రోజుల జరిగే ఈ పండుగలో సుమారు 15 నుంచి 20 లక్షల మంది హాజరు కాను న్నారు. ఇప్పటి నుంచే పండుగ వాతావరణ నెలకొంది.

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

మతసామరస్యానికి ప్రతీక నెల్లూరు బారాషాహీద్ రొట్టెల పండుగ. కుల,మతాలకు అతీతంగా జరిగే ఈ పండుగ దేశంలో ప్రత్యేకమైయింది. హిందు, ముస్లిం, క్రిస్టియన్‌తో పాటు అన్ని కులాలవారు దీనిని ఎంతో ప్రత్యేకంగా జరుపుకుంటారు. ప్రతి ఏడాది ఈ పండుగ విశిష్టత పెరుగు తోంది. రొట్టెల పండుగకు 450 ఏళ్ల చరిత్ర ఉంది. యుద్ధవీరులు ప్రపంచ వ్యాపితంగా పర్యటిస్తూ జిల్లాలోకి ప్రవేశించారు. ఇక్కడ యుద్ధం జరిగినట్లు చరిత్ర చెబుతోంది. కొడవలూరు వద్ద జరిగిన బీకర యుద్ధంలో 12 మంది యుద్ధ వీరులు మరణించారని, వారి తల, మొండాలను వేరు వేశారని, . గుర్రాలపై మొండేలను వేయడంతో అవి నెల్లూరు చెరువు వద్దకు వచ్చి నిలిచాయని చరిత్ర చెబుతోంది. ఆనాటి రాజు భార్య కలలో 12 మంది మృతవీరుల మృతదేహాలు నెల్లూరు చెరువు వద్ద ఉన్నాయని, వాటికి దహనసంస్కారాలు చేసి, గౌరవిస్తే మీకు మంచి జరుగుతుందని తెలిపినట్లు చెబుతారు. అందుకు అనుగుణంగా 12 మంది మొండేలను స్వర్ణాల చెరువు వద్ద సమాధి చేశారు. అక్కడే బారా (12) షాహీద్ దర్గాగా పేరు వచ్చింది. అప్పటి నుంచి ఒక మంది ప్రజలు ఈ ప్రాంతానికి వచ్చి వెళ్తున్నారు. ఇదేరో ఒక కులం, మతం, ప్రాంతానికి సంబంధం లేకుండా హిందు, ముస్లిం, సిక్కులు, క్రిస్టియన్లు, జైనులుతోపాటు అన్ని కులాలకు సంబంధించిన భక్తులు వచ్చి వెళుతుంటారు. దశాబ్దలుగా ఈ పండుగ జరుగు తున్నా గత 50 ఏళ్ల నుంచి ఎంతో ప్రాధాన్యత సంతరించుకుంది. రాజకీయ పార్టీలు,ప్రభుత్వాలు ప్రత్యేక నిధులు కేటాయింపులు చేస్తుండడంతో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఇటీవల భారీ మొత్తంలో నిధులు ఖర్చు చేసి, అనేక మౌలిక సదుపాయాలు కల్పించారు. 2014-19లో టిడిపి ప్రభుత్వ హయంలో ప్రత్యేక గ్రాంట్స్, ట్యాంక్ బండ్, మరుగుదొడ్లు, రోడ్లు, ఆర్చీలు వంటి ఏర్పాట్లు చేశారు. వైసిపి ప్రభుత్వంలో 2020లో అప్పటి ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి కొంత నిధులు వెచ్చించి ఏర్పాట్లు చేశారు. ప్రస్తుతం ఎంత మంది భక్తులు వచ్చినా అందుకు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రతి ఏడాది మూడు రోజులు జరిపే ఈ పండుగను ప్రస్తుతం ఐదు రోజులకు పొడిగించింది. రేపటి నుంచి ఐదురోజుల జరగనున్నాయి. ఇక్కడకు వచ్చే భక్తులు మొక్కుకుంటే అది నెరవేరితే మళ్లీ అదే రొట్టెను తీసుకొచ్చిన స్వర్ణాల చెరువులో స్నానం చేసి విడిచి పెడుతారు. ఇందులో ప్రధానంగా వివాహం, పెళ్లి, గృహనిర్మాణం, ఉద్యోగం, విదేశ ప్రయాణం, ఇలా అన్ని తీరుతాయని విశ్వసిస్తారు. ప్రతి ఏడాది భక్తుల సంఖ్య భారీగా పెరుగుతోంది. రొట్టెల పండుగ సందర్భంగా నగరంలో ట్రాఫిక్ నిబంధనలు విధించారు. అడుగ డుగునా పోలీసుల నిఘా పెట్టారు. పెద్ద ఎత్తున సిసి కెమెరాలు ఏర్పాట్లు చేశారు. నెల్లూరు నగరంలో రూట్ మ్యాప్‌లు ఏర్పాట్లు చేస్తూ, ఫ్లెక్సీలు పెట్టారు. పోలీసులు అధనపు సిబ్బందిని కేటాయించారు. రేపటి నుండి రొట్టెల పండుగ అధికారికంగా నిర్వహిస్తున్నా రెండు రోజుల నుండి భక్తుల తాకిడి కనిపిస్తోంది. మతసామరస్యానికి ప్రతీక రొట్టెల పండుగగా దేశ వ్యాపితంగా ప్రాధాన్యత ఉంది. దేశ, విదేశాలతోపాటు, ఇతర రాష్ట్రాల నుండి పెద్ద ఎత్తున భక్తులు తరలి వస్తారు. తమిళనాడు, కర్నాటక, తెలంగాణా తోపాటు పాకిస్తాన్, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్థాన్ వంటి దేశాల నుంచి ఇక్కడకు వస్తారు. అధికారపార్టీ నేతలు, ఎంఎల్ఎలు, అధికారులు దీనిని పర్యవేక్షిస్తారు.



బారాషాహీద్ దర్గా (ఫైల్)

బిజెపితో స్నేహం ప్రమాదకరం..!

టిడిపి, జనసేన ఉనికే పశ్నార్థకం - సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు హెచ్చరిక

ప్రజాశక్తి-నెల్లూరు : కేంద్రంలో అధికారం చేపట్టిన బిజెపితో స్నేహం చేయడం ప్రమాదకరమని, అది ప్రాంతీయ పార్టీలతో మంచిగా ఉంటూనే వాటిని నలిపి నాశనం చేస్తుందని సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు హెచ్చరించారు. సోమవారం నెల్లూరుకు వచ్చిన ఆయన నగరంలోని సిపిఎం జిల్లా కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. ఇటీవల రాష్ట్రంలో జరిగిన ఎన్నికల్లో టిడిపి ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు అవసరమైన మెజారిటీ ఉన్నప్పటికీ జనసేన, బిజెపిలతో కలిసి ప్రభుత్వ పాలన చేస్తుందన్నారు. టిడిపి, జనసేన రెండు పార్టీలు తమ ఉనికిని విస్మరించి ఎన్‌డిఎ ప్రభుత్వమని చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. బిజెపి పాంతీయ పార్టీలతో స్నేహం చేసిన ప్రతిసారి ఆయా పార్టీలు ముక్కలు.. చెక్కలు కావడం చూశామన్నారు. దేశంలో అందుకు అనేక అనుభవాలు ఉన్నాయన్నారు. బిజెపి కౌగిలి ధృతరాష్ట్రుడి కౌగిలితో సమానమన్నారు. రాష్ట్రంలోని టిడిపి, జనసేన పార్టీలు గతంలో చోటు చేసుకున్న అనుభవాలను ఎంత తొందరగా గుర్తిస్తే అంత మంచిదన్నారు. బిజెపి ఏ రాష్ట్ర ప్రభుత్వంతో స్నేహంగా ఉంటే ఆ రాష్ట్రంలో బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ మతకలహాలను, మత విద్వేషాలను రెచ్చగొట్టి ప్రజల మధ్య చిచ్చుపెడతాయన్నారు వైసిపి, టిఆర్ఎస్, యుపి, పంజాబ్ ప్రాంతాల్లో అధికారంలో ఉన్న పార్టీలు బిజెపితో ప్రత్యక్షంగా, పరోక్షంగా స్నేహం చేయడం వల్లనే ఈ ఎన్నికల్లో ఆయా పార్టీలకు ఏ గతి పట్టిందో టిడిపి, జనసేన ఆలోచన చేయాలన్నారు. శరద్‌పవార్ పార్టీని ముక్కలు చేసింది ప్రజలకు తెలుసు అన్నారు. అటువంటి పరిస్థితి ఆంధ్రప్రదేశ్‌లో జరగకూడదని, మతోన్మాద శక్తులు పెరగకూడదని సిపిఎం కోరుకు టుందన్నారు. సోమశిల ప్రాజెక్టును మంత్రులు పరిశీలించారని, సోమశిల ప్రాజెక్టు ఒక్కటే కాదని, మొత్తం ఇరిగేషన్ వ్యవస్థ అధ్వానంగా ఉందన్నారు. శ్రీకాకుళంలో జంద్యావతి పాజెక్టు పరిస్థితి ఇప్పటి వరకు మెరుగుపడలేదన్నారు. ఒడిశ్సాతో నెలకొన్న తగాదాను పరిష్కారం చేయలేకపోవడంతో దశాబ్దాల తరబడి అది చతికిలపడిందన్నారు. ఒడిశ్సాలో బిజెపి, ఎపిలో టిడిపి, కేంద్రంలో బిజెపి అధికారంలో ఉన్నాయ న్నారు. ఆయా మూడు చోట్ల స్నేహపూర్వకమైన టువంటి ఎన్‌డిఎ ప్రభుత్వాలు ఉన్నప్పుడు జంద్యావతి ప్రాజెక్టు సమస్యను పరిష్కరించడం పెద్ద సమస్య కాదన్నారు.



మాట్లాడుతున్న బి.వి రాఘవులు

ఇరిగేషన్ ప్రాజెక్టులపై శ్వేతపత్రం విడుదల చేయాలి

టిడిపి ప్రభుత్వ హాయంలో పోలవరం ప్రాజెక్టు పనుల్లో అక్రమాలు చోటు చేసుకున్నాయని,రూ. 4 వేల కోట్ల మేర అవినీతి జరిగిందని చెబుతూ వైసిపి ప్రభుత్వం కాంట్రాక్టర్ మార్చివేసిందని, ఇప్పుడు జగన్ ప్రభుత్వ హయాంలో రూ. వేల కోట్ల అవినీతి జరిగిందని సిఎం చంద్రబా బునాయుడు విడుదల చేసిన శ్వేతపత్రంలో పేర్కొన్నారని రాఘవులు తెలిపారు. కాంట్రాక్టర్లను మార్చడం, డయాఫ్రం వాల్ దెబ్బతినడం, కాపర్ డ్యామ్స్ బలహీన పడిపోవడం, విద్యుత్తు ఉత్పత్తి కేంద్రం అమలులోకి రాకపోవడం తదితర కారణాల వల్ల వేల కోట్లు నష్టం జరిగిందనేది వాస్తవం అన్నారు. వెలిగొండ ప్రాజెక్టుకు సంబంధించి ఒక టన్నెల్ నిర్మాణ పనులు పూర్తి అయినప్పటికీ రెండో టన్నెల్ నిర్మాణ పనులు పూర్తి కాలేదన్నారు. వంద మీటర్ల పనులు నిలిచిపోయా యన్నారు. దాని వల్ల వేలకోట్ల నష్టం జరిగిందన్నారు. టిడిపి ప్రభుత్వం అన్నింటిపై శ్వేతపత్రాలు విడుదల చేస్తుందని, అన్ని ఇరిగేషన్ ప్రాజెక్టు సంబంధించి శ్వేతపత్రం విడుదల చేయాల న్నారు. అమరావతి నిర్మాణం మూడేళ్లలో పూర్తి చేస్తామని మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ ప్రకటించారన్నారు. ఇప్పటి వరకు టిడిపి, వైసిపి రెండు రాష్ట్రానికి రాజధాని లేకుండానే పాలన సాగించాయన్నారు.రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా రాజధాని మార్పు చేసేందుకు వీలు లేని విధంగా పకడ్బదీగా శాసనసభలో చట్టాన్ని రూపొందించాలన్నారు. సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం. మోహన్‌రావు, జిల్లా కమిటీ సభ్యులు కె.అజయ్‌కుమార్ పాల్గొన్నారు.

ప్రజాసమస్యల పరిష్కారం వేగవంతం : కలెక్టర్

నెల్లూరు : జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన అర్జీలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ ఓ.ఆనంద్ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ లోని శంకరన్ హల్ లో రెవెన్యూ డివిజనల్ అధికారులు, తహశీల్దార్లు,మండల పరిషత్ అభివద్ధి అధికారులు, మండల విద్యాశాఖ అధికారుల తో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రజా సమస్యలపై వచ్చిన అర్జీలు ప్రభుత్వం ఇచ్చిన గడువులోగా పరిష్కరించాలన్నారు. జిల్లాలో రెవెన్యూ శాఖకు సంబంధించి సర్టిఫికెట్లు, మరియు రెవెన్యూ రికార్డుల మూటేషన్స్ అర్జీలు ఎక్కువగా పెండింగులో ఉన్నాయనీ వాటిని త్వరగా పరిష్క రించాలని తహశీల్దార్లకు సూచించారు. జాయింట్ కలెక్టర్ సేదు మాధవన్,ఇన్ ఛార్జ్ జిల్లా రెవెన్యూ అధికారి పద్మావతి, జిల్లా పంచాయతీ అధికారి సుస్మిత, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సత్యవాణి, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ సాంబశివా రెడ్డి, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసులు, జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు, డిఎంహెచ్ఒ పెంచలయ్య ఉన్నారు.

ప్రజల పక్షాన వైసిపి : కాకాణి

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : అధికారురంలో ఉన్నా, విపక్షంలో ఉన్నా వైసిపి నిరంతరం ప్రజల పక్షాన నిలుస్తుందని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం నరుకూరులోని రిషి కళ్యాణ మండపంలో వైసిపి కార్యకర్తల సమావేశం జరిగింది. గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ రాజకీయాలలో గెలు పోటములు తాత్కాలికమన్నారు. అయితే ప్రజలు జగన్ మో హన్ రెడ్డికి ఓటు వేయకుండా ఉండడానికి బల మైన కారణం ఏదైనా ఉందా అని ఎన్నిసార్లు విశ్లేషించినా ఒక్క కారణం కన్పించటం లేదని కాకాణి తెలిపారు. మండ ల పార్టీ అధ్యక్షులు ఉప్పల శంకర య్య గౌడ్ అధ్య క్షతన జరిగిన ఈ స మావేశంలో వైసీపీ రాష్ట్ర నేత చిల్లకూరు సుధీర్ రెడ్డి, ఎంపీపీ ఉప్పల స్వర్ణలత, జడ్పిటిసి ఎంబే టి శేష మ్మ, వైసీపీ అధికార ప్రతినిధి తలమంచి సురేంద్ర బాబు, ఇసనాక ర మేష్ రెడ్డి, మన్నెం సుబ్రహ్మణ్యం గౌ డ్, కాల్తీరెడ్డి సుబ్రహ్మణ్యం గౌడ్ ఉన్నారు.



మాట్లాడుతున్న మాజీ మంత్రి కాకాణి

కౌలు రైతుల అభివృద్ధికి కార్డులు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : కౌలు రైతుల అభ్యున్నతి కోసమే ప్రభుత్వం క్రాప్ కల్టివే టర్ రైట్ (సిసిఆ ర్సి)విధానాన్ని అమలు చేస్తోందని మండల వ్యవసాయ శాఖ అధికారి వివి శిరీష రాణి పేర్కొన్నారు. సోమవారం మండలంలోని పేడూరు, ఇస్కపాలెం, టిపి గూడూరు బిట్-1 గ్రామాలరైతు సేవా కేం ద్రాలలో సిసిఆర్‌సి కార్డులపై రైతులకు అవగాహన సదస్సులు జరిగాయి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కౌలు రైతుల అభ్యున్నతి కోసమే ప్రభుత్వం కౌలు పత్రాల ప్రక్రియను అమలు చేస్తోందని తెలిపారు. గ్రామ వ్యవ సాయ సహాయ కులు ఎస్డి షర్మిల, వినీల్, హరిబా బు, విఆర్‌ఒలు ఉన్నారు.

ఎంఎల్‌ఎ 'ఇంటూరి'ని కలిసిన పాస్టర్లు

ప్రజాశక్తి-కందుకూరు : నియోజకవర్గంలోని ఐదు మండలాల పాస్టర్లు, గోనుగుంట వెంకటేశ్వర్లు (తిమోతి) ఆధ్వర్యంలో సోమవారం ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావును మర్యాద పూర్వకంగా కలిశారు. ఎంఎల్ఏగా విజయం సాధించటం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ నాగేశ్వరరావును ఘ నంగా సత్కరించి ఆశీర్వదించారు. పాస్టర్లకు ఎప్పుడు ఏ సమస్య వచ్చినా తనను నేరుగా సంప్రదిం చవచ్చని ఎంఎల్ఎ వారికి భరోసా ఇచ్చారు. జడ ఆంతోనిబాబు, శ్యామ్, జోసఫ్ కుమార్, కాలేబు, యా కోబు, దేవకుమార్, లాబాను, యేసుదాసు, సామ్యేలు, నాగేశ్వరరావు ఉన్నారు.



నిరంతరం విద్యుత్ సరఫరా

ప్రజాశక్తి-నెల్లూరు : బారా షాహిద్ దర్గా వద్ద ఈనెల 17 నుంచి 21 వ తేదీ వరకు రొట్టెల పండుగ జరుగుతుందని, భక్తుల సౌకర్యార్థం నిరంతర మెరుగైన విద్యుత్ సరఫరా అందించేందుకు అన్ని ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేశామని ఎస్‌ఈ వి.విజయన్ పేర్కొన్నారు. సోమవారం ఆయన బార షాహిద్ దర్గాను సందర్శించి దర్గా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అదనపు ట్రాన్స్‌ఫార్మర్లను పరిశీలించారు.

మాతా శిశు సంరక్షణ సేవలపై అవగాహన

ప్రజాశక్తి-నెల్లూరు : నెల్లూరు, నెల్లూరు అర్బన్ , కావలి డివిజన్ పరిధిలోని కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ లకు మాత శిశు సంరక్షణ సేవలు గురించి అవగాహన కార్యక్రమం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో నిర్వహించారు. సోమవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పెంచలయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు.

మంత్రులతో ఎస్‌పి మర్యాదపూర్వక భేటి

నెల్లూరు : నూతనంగా ఎస్పిగా బాధ్యతలు స్వీకరించిన జి.కృష్ణకాంత్ కలెక్టర్ ఒ ఆనంద్‌ను క్యాంపు కార్యాలయంలో కలిశారు. మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణను ఆయన క్యాంపు కార్యాలయంలో, రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ని ఆయన క్యాంపు కార్యాలయాల్లో మర్యాదపూర్వకంగా కలిశారు. కలెక్టర్, మంత్రులను కలిసిన ఎస్‌పి జిల్లా శాంతి భద్రతలు, తదితర అంశాలపై చర్చించారు.

రొట్టెల పండుగ నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు

ప్రజాశక్తి-నెల్లూరు : చరిత్రలో నిలిచేలా ప్రపంచ ప్రసిద్ధి చెందిన బారాషహీద్ దర్గా రొట్టెల పండుగకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి భక్తులకు ఎక్కడా అసౌకర్యం కలగకుండా పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను రాష్ట్ర పురపాలక, పట్టణాభివద్ధిశాఖ మంత్రి పొంగూరు నారాయణ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో రొట్టెల పండుగ ఏర్పాట్లపై కలెక్టర్ ఆనంద్‌తో కలిసి మంత్రి అధికారులతో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈనెల 17 నుంచి జరగనున్న రొట్టెల పండుగ నేపథ్యంలో భక్తులకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలని, పార్కింగ్ ప్రదేశాల్లో కూడా తాగునీరు, మరుగుదొడ్ల సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. శాఖలవారీగా సమీక్షించారు. మున్సిపల్, పోలీసు, రెవెన్యూ, ఇరిగేషన్, పంచాయతీ, వైద్యారోగ్యశాఖ, మత్స్యశాఖ, అగ్నిమాపక తదితర శాఖలవారీగా చేపట్టిన ఏర్పాట్లను అధికారులు మంత్రికి వివరించారు.



సమీక్షిస్తున్న మంత్రి నారాయణ

మంత్రులను కలిసిన 'వేమిరెడ్డి' దంపతులు

ప్రజాశక్తి-నెల్లూరు : రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనితను ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి , కోవూరు ఎంఎల్‌శ్రీ వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి దంపతులు మర్యాదపూర్వకంగా కలిశారు. సోమవారం సచివాలయంలోని హోంమంత్రి ఛాంబర్‌కు వెళ్లిన వేమిరెడ్డి దంపతులు ఈ సందర్భంగా ఆమెకు పుష్పగుచ్ఛమిచ్చి సత్కరించారు. రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవిని వేమిరెడ్డి దంపతులు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం పలు అంశాలపై మంత్రితో చర్చించారు.జిల్లాకు సంబంధించి వివిధ సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు.



హోంమంత్రిని కలిసిన వేమిరెడ్డి దంపతులు

'తల్లికి వందనం'పై ప్రభుత్వం యు టర్న్ : వైసిపి

ప్రజాశక్తి-నెల్లూరు : తల్లికి వందనం పేరుతో ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి రూ.15 వేలు అందజేస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన చంద్రబాబునాయుడు ఇప్పుడు యూటర్న్ తీసుకుంటున్నారని ఎంఎల్‌ఏసి పి.చంద్రశేఖర్‌రెడ్డి విమర్శించారు. సోమవారం నగరంలోని జిల్లా వైసిపి కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఇటీవల పాఠశాల విద్య అధికారులు విడుదల చేసిన జిఒ నెంబర్ 95 లో పిల్లలను స్కూలుకు పంపిన ప్రతి తల్లికి రూ.15 వేలు అందజేస్తున్నట్లు పేర్కొన్నా రన్నారు. ప్రకటనపై మాజీ ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతి జిల్లాలో వైసిపి నాయకులతో ప్రెస్ మీట్ లు పెట్టించి పోరాటానికి దిగడంతో వెనక్కి తగ్గారన్నారు. ఇది పేద ప్రజల పక్షాన ప్రతి పక్షం పార్టీ సాధించిన విజయమన్నారు. అమ్మ ఒడి పథకంపై షర్మిలమ్మ చేసిన కామెంట్స్ సరికాదన్నారు. ఒకసారి వైసిపి మేనిఫెస్టో పరిశీలించాలని హితవు పలికారు. ఉండి ఎమ్మెల్యే రఘురామకష్ణం రాజు పై గత ప్రభుత్వం పోలీస్ కస్టడీకి తీసుకోవడంపై టిడిపి ప్రభుత్వం మాజీ ముఖ్యమంత్రి వై యస్ జగన్ మోహన్ రెడ్డి పై,307 కేసు బనయించడం దారుణమన్నారు. వైసిపి ఎంఎల్‌ఏ అభ్యర్థి ఖలీల్ అహ్మద్, విజయ డైరీ ఛైర్మన్ కొండ్రెడ్డి రంగా రెడ్డి, హంజా హుస్సేనీ, పెర్నీటి కోటేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంఎల్‌సి చంద్రశేర్‌రెడ్డి

'గురుకులం' విద్యార్థులకు పరామర్శ

ప్రజాశక్తి-నెల్లూరు : తీవ్ర అస్వస్థకు గురై నగరంలోని జిజిహెచ్‌లో చేరి వైద్య చికిత్సలు పొందుతున్న నాయుడుపేట గురుకుల విద్యార్థులను పరామర్శించిన జనసేన నాయకులు గునుకుల కిషోర్ పరామర్శించారు. నాయుడుపేట, ఎల్ఎ సాగర్‌లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో కలుషిత ఆహ్వారం తిని అస్వస్థకు గురైన 89 మంది విద్యార్థుల పరిస్థితి విషమంగా ఉండడంతో నగరంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించిన ఎనిమిది మంది విద్యార్థులను ఆరోగ్య పరిస్థితిని గూర్చి జనసేన నాయకుడు గునుకుల కిషోర్ పరామర్శించారు.

ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాన్ని ఆదుకోవాలి : సిపిఎం

ప్రజాశక్తి-నెల్లూరు

అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్న పల్లవరపు నారయ్య కుటుంబాన్ని ఆదుకోవాలని కోరుతూ నెల్లూరు రూరల్ మండలం తాసిల్దార్ కి వినతి పత్రం అందజేశారు. సిపిఎం మండల కమిటీ సభ్యులు పూడిపర్తి జనార్ధన్ మాట్లాడుతూ రూరల్ మండలం ఆమంచర్ల పంచాయతీ అప్పయ్య కండ్రిగ గ్రామానికి చెందిన పల్లవరపు నారయ్య గత ఆరు సంవత్సరాల నుంచి చేపలగుంటలు సాగు చేసుకుని జీవనం సాగిస్తుండేవారన్నారు. ఇటీవలచేపలగుంట ల లో నష్టం వచ్చి ఈ నెల 10వ తేది సాగుచేస్తున్న చేపలగుంటల వద్ద పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ కుటుంబాన్ని ఆదుకోవాలని కోరుతూ అధికారులకు వినతిపత్రం అందజేశారు.ఈకార్యక్రమంలో పల్లవరపు.వెంకటేశ్వర్లు,పాదర్ధి.నారాయణ పాల్గొన్నారు.

వైద్యశాల ఎదుట నిరసన

భార్యకు వైద్యసేవలందించడంలో వైద్యులు నిర్లక్ష్యం చేశారని భర్త ఆవేదన

ప్రజాశక్తి-కందుకూరు : ప్రభుత్వ ఏరియా వైద్యశాల గేటు వద్ద ఎండ్లూరి రాజేష్ అనే వ్యక్తి సోమవారం నిరసనకు దిగటంతో కలకలం రేగింది. సియస్‌పురం మండలం గోగినేని వారి పాలెం కు చెందిన ఎండ్లూరి ఎలిజిబెత్ అనే మహిళ కాన్పు కోసం కందుకూరు ఏరియా వైద్యశాలలో చేరింది. సోమవారం ఎలిజిబెత్ గర్భం నుంచి ఉమ్మనీరు పోవడంతో ఇక్కడ డాక్టర్లు కాన్పు చేయటం కష్టంగా భావించి ఒంగోలు రిమ్స్ ఆస్పత్రికి ఆమెను తరలించడానికి నిర్ణయించారు. గత మూడు రోజులుగా వైద్యులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల ఉమ్మనీరు పోయి తన భార్య పరిస్థితి ఆందోళనకరంగా మారిందని, అందుకు కారకులు ఆస్పత్రి డాక్టర్లు, సిబ్బంది అంటూ ఏరియా వైద్యశాల గేటు వద్ద బయట నుంచి నిరసనకు దిగారు. దీంతో ఆసుపత్రి సెక్యూరిటీ సిబ్బంది అక్కడ నుంచి లేవమన్న రాజేష్ లేవలేదు. తన భార్యను ఒంగోలు పంపకుండా 108 వాహనాన్ని అడ్డుకోవడం జరిగింది. చేసేది ఏమీ లేక కందుకూరు పట్టణ పోలీసులకి ఆసుపత్రి సిబ్బంది సమాచారం ఇచ్చారు. పోలీసులు వచ్చి గేటు వద్ద వున్న రాజేష్‌ను అక్కడ నుంచి తప్పించడానికి శతవిధాల ప్రయత్నించారు. మూడు రోజులుగా తన భార్యకు వైద్యం చేయకుండా ఇప్పుడు తామేమీ చేయలేమంటూ చేతులెత్తేసి ఒంగోలుకు తరలించటం ఏమిటని రాజేష్ ప్రశ్నించారు. పోలీసులు బలవంతంగా రాజేష్ ను పోలీస్ స్టేషన్‌కి తరలించారు. ఎలిజిబెత్ కి వైద్యం చేస్తుండగానే ఉమ్మనీరు పోవడంతో ఆమెన్ కాపాడేందుకు ఎక్కువ మంది డాక్టర్లుండే ఆస్పత్రికి తరలించాలని తాము నిర్ణయించి ఒంగోలు పంపామని వైద్యశాల డాక్టర్లు తెలిపారు. ఎలిజిబెత్ తోపాటు కడుపులో ఉన్న బిడ్డను కాపాడాలనే ఉద్దేశ్యంతో ఉన్నత వైద్యశాలకు తరలించామని డాక్టర్లు ఎలాంటి నిర్లక్ష్యం చేయలేదని ఆసుపత్రి వర్గాలు తెలిపాయి.



చెట్లలోకి దూసుకెళ్లిన ఆర్‌టిసి బస్సు

త్రుటిలో తప్పిన పెను ప్రమాదం

ప్రజాశక్తి-గుడ్లూరు : ఆర్‌టిసి బస్సు రోడ్డు పక్కనే ఉన్న చెట్లలోకి దూసుకుపోయిన సంఘటన మండలంలోని మోచర్ల దగ్గర జాతీయ రహదారి పక్కనే ఉన్న చెట్లలోకి ఉన్నపలంగా దూసుకుపోయిన సంఘటన సోమవారం వేకువ జామున చోటుచేసుకుంది. డ్రైవరు సమయస్ఫూర్తితో ఆ బస్సును ఆపి వేయడంతో పెను ప్రమాదం తప్పింది. హైవే మొబైల్ పోలీసులు సహకారంతోబస్సులో ప్రయాణిస్తున్న 36 మంది ప్రయాణికుల్ని వేరే బస్సులో ఎక్కించి గమ్యస్థానాలకి తరలించారు. విజయవాడ నుంచి తిరుపతి బయలుదేరిన సూపర్ డీలక్స్ ఆర్‌టిసి బస్సు గుడ్లూరు మండలం, మోచర్ల దగ్గరకి రాగానే వర్షం కారణంగా బస్సు అదుపు తప్పి పక్కనే ఉన్న చెట్లలోకి దూసుకెళ్లింది .ప్రమాదాన్ని గమనించిన హైవే మొబైల్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని చెట్ల పొదల్లోకి దూసుకెళ్లిన ఆర్టీసీ బస్సులో ఉన్న ప్రయాణికులు సురక్షితంగా దించి వేరే బస్సులో పంపారు.



చెట్లలోకి దూసుకెళ్లిన బస్సు

లైట్లు అందజేత

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు టిఆర్‌ఆర్ డిగ్రీ కాలేజ్ హాస్టల్లో విద్యార్థులు రాత్రి సమయంలో బిల్డింగ్ పైన చదువుకోవడానికి కరెంటు లేక ఇబ్బంది పడుతున్న తరుణంలో హాస్టల్ వార్డెన్ మున్నంగి రమేష్ మాజీ అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ లింగాబత్తిన బ్రహ్మయ్యను రెండు లైట్లకు ఆర్థిక సహాయం చెయ్యమని కోరారు.ఆయన సమస్యను గుర్తించి తన చిన్ననాటి స్నేహితుడైనట ువంటి తెలంగాణ రాష్ట్రంలోని ఖమ్మం మమత హాస్పిటల్ హెడ్ అఫ్ ద డిపార్ట్మెంట్ డాక్టర్ కస్తూర్తి జగదీష్‌కి సమ స్యను వివరించారు. వెంటనే స్పందించి లింగా బత్తిన బ్రహ్మయ్య , పొనుగోటి మహే oద్ర ఆధ్వర్యంలో బహుకరించినారు. వార్డెన్ రమేష్ ,బద్దిపూడి శిరోమణి పాల్గొన్నారు.

'ఆధార్' నమోదుకు ప్రత్యేక డ్రైవ్

ప్రజాశక్తి-కందుకూరు : పట్టణంలోని ఒకటో వార్డు ఏకలవ్య నగర్ ప్రాంతంలో చాలామందికి ఆధార్ కార్డులు లేవని శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు దష్టికి తెచ్చారు. ఎంఎల్ఎ సూచనతో ఏకలవ్య నగర్ లో ఈనెల 16 మంగళవారం ఉదయం 10:30 గంటల నుంచి ఆధార్ నమోదు కోసం స్పెషల్ డ్రైవ్ నిర్వహించబడుతుందని ఎంఎల్ఎ ఇంటూరి కార్యాలయం తెలిపింది. ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు సబ్ కలెక్టర్ విద్యాధరి కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు.

సమస్యలను పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి-కందుకూరు : మున్సిపల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా పిర్యాధులు, డయల్ యువర్ కమిషనరు కార్యక్రమానికి10 అర్జీలు వచ్చినట్లు మున్సిపల్ కమిషనర్ కె.వి కష్ణారెడ్డి తెలిపారు. అందరు సెక్షన్ హెడ్స్ పాల్గొన్నారు. ప్రతి సోమ వారం కందుకూరు పురపాలక సంఘ కార్యాలయం కమిషనర్ ఛాంబర్‌లో జరిగే ప్రజా పిర్యాధుల కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ కృష్ణారెడ్డి పట్టణ ప్రజలకు తెలి పారు.

రైతులకు అవగాహన

ప్రజాశక్తి - ఉలవపాడ : మండలంలోని కరేడు పంచాయతీ పరిధిలో వ్యవసాయ శాఖ వారి ఆధ్వర్యంలో కౌలు రైతులకు సిసిఆర్సి కార్డుల పై అవగాహన కార్యక్రమం మండల వ్యవసాయ శాఖ అధికారిని బి.తిరుమల జ్యోతి ఆధ్వర్యంలో నిర్వహించారు కౌలు రైతులను గుర్తించి వారికి సిసి కార్డులను గురించి అవగాహన కల్పించారు. గ్రామ వ్యవ సాయ సహాయకులు మానస ప్రియదర్శిని, విఆర్‌ఒ పి .శిల్ప ఉన్నారు.

ఆహార పొట్లాలు పంపిణీ

ప్రజాశక్తి-కందుకూరు : శ్రీరామ సాయి బాబా వెల్ఫేర్ సొసైటీ కందుకూరు వారి ఆద్వర్యంలో సోమవారం కోట కిషోర్ బాబు పుట్టినరోజు సందర్భంగా వారి సహకారంతో కోవూరు రోడ్డు లోని స్వర్ణ స్వయం కృషి మానసిక దివ్యాంగుల ఆశ్రమంలోని వారికి నిత్యావసరాలు, అల్పాహారం పంపిణీ చేశారు. ఆల్ ఇండియా వాసవి సత్ర సముదాయాల మీడియా ఛైర్మన్ డాక్టర్ చక్కా వెంకట కేశవరావు మాట్లాడారు. శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ రవ్వా శ్రీనివాసులు,వాసవి క్లబ్ లెజెండ్స్ ప్రెసిడెంట్ ఇన్నమూరి శ్రీనివాసులు,మురారిశెట్టి వెంకటేష్ ఉన్నారు.

కలెక్టర్‌తో మేయర్ భేటి

నెల్లూరు : కలెక్టంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఓ.ఆనంద్ ను నగర పాలక సంస్థ మేయర్ పొట్లూరి స్రవంతి మర్యాదపూర్వకంగా కలిశారు. సోమవారం కలెక్టర్ క్యాంపు కార్యాల యానికి చేరుకున్న ఆమె కలెక్టర్‌కు పూలబొకేను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.



కలెక్టర్‌ను కలిసిన మేయర్

హాస్టళ్లలో సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-నెల్లూరు

జిల్లాలోని పలు సంక్షేమ హాస్టళ్లు సమస్యల సుడిగుండంలో ఉన్నాయని, హాస్టళ్లలో విద్యార్థులు ఎదుర్కొనే సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సభ్యుడు, బిసి విద్యార్థి యువజన రాష్ట్ర కన్వీనర్ యు.మురళీకృష్ణయాదవ్ జాయింట్ కలెక్టర్ సేతు మాధవ్‌ను వినతిపత్రం అందజేశారు. విద్యార్థి సంఘం నాయకులు సుధాకర్ ,ప్రవీణ్ ,రాము పోల్గొన్నారు.



ఆటో డ్రైవర్ సురేంద్రకు డాక్టరేట్

ప్రజాశక్తి-కావలి

సంయుక్త సేవాసంస్థ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్న ఆటోడ్రైవర్ సురేంద్రకు సోమవారం డాక్టరేట్ అందజేశారు. గత పది సంవత్సరాలుగా దాతల సహకారంతో సమాజ సేవ చేస్తూ, నిత్యం పేద పిల్లలకు విద్య, వైద్యం సంరక్షణ అందిస్తూ, 5వేలకుపైగా అన్నదాన కార్యక్రమాలు, పర్యావరణ పరిరక్షణకై 1800పైగా మొక్కలు నాటి, గర్భిణులకు కాన్పు సమయంలో 24 గంటలు తన ఆటోలో ఉచితంగా హాస్పటల్‌కు తీసుకొని వెళ్తూ, "దయగల ఇల్లు" ద్వారా అనేక మంది పేదలకు వస్త్ర, వస్తు దానం చేస్తూ, కొన్ని వందల మంది వృద్ధులకు వికలాంగులకు చేయూతనిస్తూ, అనేక మంది మహిళలకు స్వయం ఉపాధి నిమిత్తం కుట్టు శిక్షణ, కుట్టు మిషన్ల వితరణ, బ్యూటీ పార్లర్ శిక్షణ, మగ్గం శిక్షణ, విద్యార్థులకు కంప్యూటర్ శిక్షణ, 32మంది పిల్లల్ని సంస్థ ద్వారా దత్తత తీసుకొని అక్కున చేర్చుకుని వారిని చదివిస్తూ, కళాకారులను ప్రోత్సహిస్తూ, అనారోగ్య బాధితులకు ఆర్థిక సహాయాన్ని అందజేస్తూ, నిరాదరణకు గురైన వారికి 7 ఇండ్లను నిర్మించి, నిర్భాగ్యులకు అంత్యక్రియలు నిర్వహించడంతో పాటు అనేక రకాలైన సేవలు కొనసాగిస్తున్న నెల్లూరు జిల్లా, కావలి పట్టణం నివాసి ఆటో డ్రైవర్ గంగపట్నం సురేంద్రకు గుడ్ సమారిటన్ థియోలాజికల్ సెమినరీ ఇన్‌ఛార్జి, మనం ఫౌండేషన్‌లి ఇంట. ఇంక్. ఐ.ఎస్.ఒ. 9001:2015 సర్టిఫైడ్ ఆర్గనైజేషన్ ఫౌండర్, చైర్మన్ హెచ్.ఆర్.ఇ. ఆర్చ్ బిషప్. అంబ్. ప్రొఫెసర్ డా. అడే హెరాల్డ్, పిహెచ్‌డి వ్యవస్థాపకుడు, ఛాన్సలర్ గుడ్ సమారిటన్ థియోలాజికల్ సెమినరీ లిమిటెడ్ ఇన్‌ఛార్జి, డాక్టర్ .కె.చక్రవర్తి అడ్వకేట్ ఫౌండర్, చైర్మన్, మనం ఫౌండేషన్, ప్రొద్దుటూరు వైఎస్ఆర్‌కడప జిల్లా వారు హైదరాబాద్లో తెలంగాణ సారస్వత పరిషత్తు నందు నిర్వహించిన మనం ఫౌండేషన్ 8వ వార్షికోత్సవంలో భాగంగా గౌరవ డాక్టరేట్‌ను మాజీ సెంట్రల్, మినిస్టర్, సముద్రాల.వేణుగోపాలచారి, సినీహీరో సుమన్ చేతులు మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత, సంయుక్త సేవాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు, గంగపట్ల సురేంద్ర మాట్లాడుతూ ఈ డాక్టరేట్ రావడానికి కారణమైన సంయుక్త సేవాసంస్థ సభ్యులకు, దాతలకు, మీడియా మిత్రులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని తెలిపారు. ఈ డాక్టరేట్‌ను ఎంపి బీద మస్తాన్ రావుకు, సంయుక్త సేవాసంస్థ సభ్యులకు అంకితం చేస్తున్నానన్నారు. తనకు డాక్టరేట్ అందజేసిన మనం ఫౌండేషన్ ఫౌండర్ అడ్వకేట్ చక్రవర్తికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు.

మంత్రుల పర్యటన విజయవంతం

ప్రజాశక్తి-అనంతసాగరం : మండలంలోని సోమశిల గ్రామంలో సోమశిల ప్రాజెక్టు సందర్శించేందుకు ఆత్మకూరు నియోజకవర్గం శాసనసభ్యులు, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆధ్వర్యంలో విచ్చేసిన ఇరిగేషన్ శాఖ మంత్రి, నిమ్మల రామానాయుడు, పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ పర్యటన విజయవంతమైనట్లు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మున్నంగి సునీత సుబ్బరాయ ప్రకటనలో తెలిపారు. వారితోపాటు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, జిల్లా శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, కురుగొండ్ల రామకృష్ణ, పాశం సునీల్, కాకర్ల సురేష్, కావ్య కృష్ణారెడ్డి, ఇంటూరు నాగేశ్వరరావు, పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ పర్యటన విజయవంతమైనట్లు తెలిపారు. మండల టిడిపి, జనసేన, బిజెపి అధ్యక్షులు, తదితరులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

వేరుశనగ పంట పరిశీలన



ప్రజాశక్తి-దగదర్తి : మండలంలోని కాట్రాయపాడు, ధర్మవరం, నారాయణపురం తదితర గ్రామాల రైతుల పంటను సోమవారం కావలి ఎడిఎ సిహెచ్. నాగరాజు, మండల వ్యవసాయాధికారి అబ్దుల్ రహీం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు రైతులకు పలు సూచనలు చేశారు. కోతకు వచ్చిన పైరును వర్ష సూచనలను అనుసరించి అవసరమైతే కోతలు వాయిదా వేసుకోవాలన్నారు. కోతలు పూర్తి చేసిన రైతులు పంటను తగు విధంగా భద్ర పరచుకోవాలని తెలిపారు. ప్రస్తుతం పొడి వాతావరణం ఉన్నందున కోతలు కొనసాగినప్పటికీ ఎలాంటి నష్టం లేదని తెలిపారు. ఒక వేళ వర్షాలు ఎక్కువగా కురిసి నష్టం వాటిల్లితే ప్రభుత్వానికి నివేదిస్తామని తెలిపారు. కార్యక్రమంలో విఎఎ శ్రీకర్, రైతులు పాల్గొన్నారు.

బంగారు గొలుసు చోరీ

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : మండలంలోని చిరమన గ్రామంలో శుక్రవారం రాత్రి బంగారు సరుడు చోరీ జరిగిందని బాధితులు తెలిపారు. ఆ మేరకు వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితుల కథనం మేరకు.. చిరమన గ్రామ దెబ్బల మిట్ట సమీపంలో నివాసం ఉంటున్న కాటంరెడ్డి చిన్న పెంచల్ రెడ్డి దంపతులు ప్రతిరోజులాగే శుక్రవారం రాత్రి బంగారు ఆభరణాలు ఇంట్లోపెట్టి వరండాలో నిద్రించారు. అర్ధరాత్రి సమయంలో గుర్తు తెలియని దొంగలు ఇంట్లోకి ప్రవేశించి కవర్లో పెట్టి ఉన్న బంగారు సరుడు, చేతివార్చి చోరీ చేసి తీసుకెళ్లారని తెలిపారు. ఉదయం ఇంట్లోకి వెళ్లి చూడగా బంగారు సరుడు చోరీకి గురైందని తెలిసిందని పెంచల రెడ్డి కుమారుడు జనార్ధన్ రెడ్డి తెలిపారు. పోలీసులకు సమాచారం అందించడంతో ఎస్ఐ ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో వారి సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. సంగం సిఐ రవినాయక్ వారి సిబ్బందితో వచ్చి సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. వివిధ కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు. గ్రామ నడిబొడ్డున జనసంచారం ఉండే ప్రాంతంలో చోరీ జరగడంపై ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

అన్నదాన కార్యక్రమం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : పట్టణంలో మొహర్రం పండుగ సందర్భంగా మూడవ వార్డులోని లక్ష్మణరావుపల్లిలో ఉన్న పీర్లచావడి వద్ద సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పీర్ల పండుగ ప్రారంభమైన రెండవ రోజు ఇక్కడ అన్నదానం చేయడం అనాథిగా వస్తున్న ఆనవాయితీ అని, అదే క్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించామన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ గౌస్ బాషా పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణంలోని జెండా చెట్టు వద్ద ఉన్న పీర్ల చావిడి వద్ద సోమవారం మధ్యాహ్నం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని కావలి ఎంఎల్ఎ కావ్య క్రిష్ణారెడ్డి ప్రారంభించారు. స్వయంగా ఆయనే అందరికీ వడ్డించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా ఎంఎల్ఎకు స్థానిక చావిడి, దర్గా, మసీదు కమిటీ సభ్యులు, టిడిపి నాయకులు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో టిడిపి కావలి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్‌బాబు, రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, మహిళా అధ్యక్షురాలు అర్షియా బేగం, కూటమి నేతలు, ముస్లిములు పాల్గొన్నారు.

సిరిపురంలో పీర్లచావిడి ప్రారంభం

ప్రజాశక్తి-కావలి : కావలి రూరల్ మండలం సిరిపురం గ్రామంలో చావిడిని కావలి ఎంఎల్ఎ కావ్య క్రిష్ణారెడ్డి సోమవారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. గ్రామానికి విచ్చేసిన ఎంఎల్ఎకు ప్రజలు ఘన స్వాగతం పలికారు. మొహర్రం సందర్భంగా ఏర్పాటు చేసుకునే కార్యక్రమాలు, మొహర్రం విశిష్టతను ఎంఎల్ఎ వివరించారు. కార్యక్రమంలో టిడిపి నేతలు, ముస్లిములు పాల్గొన్నారు.

సిఎంల చిత్రపటాలు అందజేత

ప్రజాశక్తి-అనంతసాగరం : మండలంలోని ఉప్పలపాడు గ్రామ సచివాలయంలో సోమవారం బూత్ లెవెల్ ఏజెంట్, టిడిపి నాయకురాలు వల్లూరు శ్రావణి ఆధ్వర్యంలో సిఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్, మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఫొటోలను పంచాయతీ కార్యదర్శి అరుణ్‌కు అందజేశారు. అలాగే జాతిపిత మహాత్మా గాంధీ, రాజ్యాంగ నిర్మాత డిఆర్ అంబేద్కర్ ఫొటోలు అందజేయడంపై మండల ప్రజలు అభినందించారు. మండలంలో సిఎం, డిప్యూటీ సిఎం, మంత్రి, జాతిపిత, రాజ్యాంగ నిర్మాత ఫొటోలు ఏర్పాటు చేసిన మొదటి గ్రామం ఉప్పలపాడు గ్రామ సచివాలయమన్నారు.

పీర్ల మహోత్సవం ప్రారంభం

ప్రజాశక్తి-అనంతసాగరం : మండలంలోని సోమశిల గ్రామంలోని వెలసిన హజరత్ బాదుల్లా సాహెబ్ మస్తాన్ వలీ పీర్ల మహోత్సవాలు సోమవారం నుంచి ప్రారంభమయ్యాయని నిర్వాహకులు సయ్యద్ అబ్దుల్ రెహమాన్, షేక్ మస్తాన్‌వలీ తెలిపారు. సోమవారం ఉదయం మొదటి రోజున పీర్లను నిలబెట్టినట్లు పూజారి సయ్యద్ మహమ్మద్ హుస్సేన్ తెలిపారు. సాయంత్రం పురవీధుల్లో పీర్లను గ్రామోత్సవం నిర్వహించారు. రెండు రోజులపాటు పీర్ల మహోత్సవాలు జరుగుతాయని తెలిపారు. బుధవారం తెల్లవారుజామున నాలుగు గంటలకు అగ్నిగుండ మహోత్సవం జరుగుతుందని ఈ కార్యక్రమానికి భక్తులు పాల్గొనాలని నిర్వాహకులు తెలిపారు.

నందవరం రోడ్డును బాగుచేయరూ..

- గుంతలమయంగా రోడ్డు మార్జిన్లు
- ప్రాణం గుప్పెట్లో ప్రయాణాలు




గుంతలు ఏర్పడి దెబ్బతిన్న నందవరం రోడ్డు

ప్రజాశక్తి-ఉదయగిరి

ఉదయగిరి నుంచి నందవరం కూడలి వరకు రోడ్డుకు మోక్షం ఎప్పుడో అని వెనుకబడిన మెట్టప్రాంత ప్రజలు ఎదురు చూస్తున్నారు. ఉదయగిరి, సీతారామపురం, దుత్తలూరు, వరికుంటపాడు మండలాల ప్రజలు ఈ రోడ్డును నిర్మించాలని పలుమార్లు ప్రభుత్వానికి విన్నవించిన గత ప్రభుత్వం రోడ్డు నిర్మాణాన్ని పెడచెవిన పెట్టిందని పలువురు ఆరోపిస్తున్నారు. 40ఏళ్లుగా ఈ రోడ్డుకు మోక్షం కలగలేదని ఇప్పుడైనా నూతన ప్రభుత్వంలో ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, శాసనసభ్యులు కాకర్ల సురేష్ ఈ మార్గానికి మహర్దశ ఏర్పడుతుందని మెట్టప్రాంత ప్రజలు ఎదురుచూస్తున్నారు. ఉద్యోగం వ్యాపారం వైద్యం తదితర అవసరాలపై మండలాల ప్రజలు ప్రతిరోజు ఈ మార్గంలో రాకపోకలు సాగిస్తూ ఉంటారు. ముఖ్యంగా వైద్య సేవల కోసం ఆత్మకూరు, నెల్లూరుకు ఈ మార్గం గుండా వెళుతూ అనేకసార్లు వారి వాహనాలు మరమ్మతుకు గురయ్యాయి. అత్యవసర వైద్య సేవల కోసం అంబులెన్స్‌లో రోగిని తరలిస్తుండగా మార్గం మధ్యలో మృతి చెందిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. ఈ మార్గంలో అనేకసార్లు ప్రమాదాలు జరిగిన సంఘటనలు అనేకం ఉన్నాయి. ఇప్పటికే నియోజకవర్గ ప్రజా సమస్యలపై అధ్యయనం చేసిన నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి స్థానిక శాసనసభ్యులు కాకర్ల సురేష్ ప్రత్యేక దృష్టి పెట్టి 30 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు. కావలి సీతారాంపురం నేషనల్ హైవే ఉదయగిరి నుంచి పోతుందని, అదేవిధంగా ఉదయగిరి నుంచి నందవరం కూడలి హైవేకు కలిపితే ఎంతగానో ఈ ప్రాంత ప్రజలకు ఉపయోగ కరంగా ఉంటుందన్నారు. రవాణా వ్యవస్థ మెరుగుపడితే ఈ ప్రాంతం ఎంతగానో అభివృద్ధి చెందుతుందని ప్రజాసంఘాల నాయకులు కోరుతున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి రోడ్డు నిర్మాణాన్ని చేపట్టాలని ప్రజల కోరుతున్నారు.

పరిహారం అందించాలని వినతి



వినతిపత్రం అందజేస్తున్న బాధితురాలు

ప్రజాశక్తి-కావలి

తన భర్త ప్రకృతి బీభత్సానికి పిడుగుపడి చనిపోయి మూడు సంవత్సరాలైనా ప్రభుత్వం నుండి రూ.4లక్షల పరిహారం మంజూరైె, కూడా ఇప్పటి వరకు తనకు పరిహారం అందలేదని, తాళ్లపాలెం గ్రామానికి చెందిన బాధితురాలు గొల్లపల్లి శిరీష సోమవారం ఆర్డీఒ వి.కె. శీనానాయక్‌కు వినతి పత్రం అందజేసింది. ఆమె వస్త్రా, కావలి ఎంఎల్ఎ దగ్గుమాటి వెంకట కృష్ణారెడ్డిని కూడా కలుసుకుంది. ఆమె తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ఆమె భర్త గొల్లపల్లి హరినాథ్ తన 35 సంవత్సరాల వయసులో 17-5-2021తేదీన తన పిడుగు పడి, దుర్మరణం పాలయ్యాడని, ప్రకృతి వైపరీత్యానికి గురై చనిపోతే అక్కున చేర్చుకుని ఆదరించాల్సిన వైసిపి ప్రభుత్వం ఆమె కుటుంబాన్ని నిర్లక్ష్యం చేసింది. ఎందుకంటే బాధితురాలి కుటుంబ టిడిపి సానుభూతిపరులు కావడమే 3 సంవత్సరాల పాటు మంజూరైన పరిహారాన్ని కూడా అప్పటి కావలి ఎంఎల్ఎ తొక్కిపెట్టాడని తెలిపింది. కనీసం టిడిపి ఎం.ఎల్.ఎ. కావ్య క్రిష్ణారెడ్డి అయినా వారికి పరిహారం ఇప్పించాలని బాధితులు కోరుకుంటున్నారు. ఆమె వినతిపత్రం చూసి ఆర్.డి.ఒ., ఎం.ఎల్.ఎ.లు స్పందించారు. తాను అమరావతికి వెళ్లి ఆమె పరిహారం ఇప్పిస్తానని ఎం.ఎల్.ఎ. క్రిష్ణారెడ్డి హామీనిచ్చారు. తాను కూడా పరిహారం తెప్పించి అందజేస్తానని ఆర్డిఒ వి.కె. శీనా నాయక్ హామీఇచ్చారు.



అధికారులకు సమస్యలను వివరిస్తున్న రైతుసంఘం నేత లక్కు కృష్ణప్రసాద్

తూములు పరిశీలన

- ప్రజాశక్తి వార్తకు స్పందన

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు చెరువు మీద ప్రజాశక్తి పత్రికలో ఆదివారం వచ్చిన కథనానికి ఇరిగేషన్ అధికారులు స్పందించారు. సోమవారం ఆత్మకూరు చెరువులో ఉన్న 3వ నెంబర్ తూమును ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం మండల ఉపాధ్యక్షుడు లక్కు కృష్ణ ప్రసాద్‌తో కలిసి పరిశీలించారు. రాయల కాలంలో నిర్మించిన చెరువులో దెబ్బతిన్న తూములను పరిశీలించారు. రైతులకు అవసరమైన మేర సాగునీరు అందించేందుకు తూములను మరమ్మతులు చేయిస్తామని తెలిపారు.

గుడిని కాపాడాలని వినతి



సమస్యను వివరిస్తున్న దళితనేత ఎస్.మల్లి

ప్రజాశక్తి-కావలి

బోగోలు మండలంలోని బోగోలు దళితవాడలో 150 సంవత్సరాల క్రితం నిర్మించుకొన్న పోలేరమ్మ గుడి వద్ద పక్క గ్రామస్థులు అయిన యాదవులు తమ గుడిని ఆక్రమించుకోవడానికి ప్రయత్నిస్తున్నారని, వారినుండి తమ గుడిని కాపాడాలని బోగోలు దళితులు దళిత సంఘర్షణ సమితి ఆధ్వర్యంలో సోమవారం కావలి ఆర్.డి.ఒ. వికె శీనా నాయక్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల నుండి ఆగుడిని అభివృద్ధి చేసుకొన్నామని, గుడి పక్కన కూడా హద్దు రాళ్ళు నాటారని గ్రామంలో కులాల మధ్య చిచ్చు పెట్టాలని ప్రయత్నాలు చేస్తున్నారని, తాము సంయమనం పాటిస్తూ అధికారులకు తెలియజేస్తున్నామన్నారు. తమ సమస్యను త్వరగా పరిష్కరించాలని ఎంఎల్ఎకు, తహశీల్దార్‌కు, ఆర్‌డిఒకు వినతి పత్రాలు ఇచ్చామన్నారు. వారు సమస్యను త్వరగా పరిష్కరిస్తామని తెలిపారన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అర్జీ సమర్పించినట్లు రెండు రోజుల్లో న్యాయం చేస్తామని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో కుందుర్తి బాబు, వెంకటరావు, కుందుర్తి సుజాత, ఇంకా అనేక మంది పాల్గొన్నారు.

కౌలు రైతులకు అవగాహన సదస్సు

ప్రజాశక్తి-అనంతసాగరం

మండలంలోని రేవూరు, మినగల్లు గ్రామాలలోని సోమవారం రైతు భరోసా కేంద్రంలో కౌలు రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పంటసాగులు హక్కు పత్రాలు ద్వారా రైతులు ప్రయోజనాల పొందవచ్చని అగ్రికల్చర్ అసిస్టెంట్లు అవగాహన కల్పించారు. రైతుల నుంచి అర్జీలను స్వీకరించారు. కార్యక్రమంలో అగ్రికల్చర్ అసిస్టెంట్లు వెంకటేశ్వర్లు, లక్ష్మీ, కౌలు రైతులు, తదితరులు పాల్గొన్నారు.

కావలిని ప్రక్షాళన చేస్తా..



వినతిపత్రం స్వీకరిస్తున్న ఎంఎల్ఎ కావ్యక్రిష్ణారెడ్డి

ప్రజాశక్తి-కావలి

అభివృద్ధి లేక అక్రమాలకు, అరాచకాలకు నిలయంగా మారిన కావలిని ప్రక్షాళన చేస్తానని కావలి ఎంఎల్ఎ దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు. సోమవారం కావలి ఆర్‌డిఒ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఎంఎల్ఎ పాల్గొన్నారు. వినతిపత్రాలతో వచ్చిన ప్రజల సమస్యలను ఎంఎల్ఎ తెలుసుకొని, సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మీడియాతో మాట్లాడుతూ సేవ చేయడానికి రాజకీయాల్లోకి రావడం జరిగిందని, కావలిని కాపు కాస్తానని తెలిపారు. వినతి పత్రాలతో కార్యాలయాలకు వచ్చిన ప్రజల సమస్యలు గత ప్రభుత్వంలో అలాగే ఉండి పోయాయన్నారు. కావలి పట్టణంలో పంట కాలువలు, గుంటలు, పోరంబోకు భూములు, ప్రభుత్వానికి సంబందించిన భూములు మొత్తం ఆక్రమణకు గురయ్యాయని, పాతూరుకు చెందిన రైతులు తెలపడం జరిగిందని, వాటిపై విచారణ చేపడుతామన్నారు. ఒక్క ఎకరా ప్రభుత్వ భూమి కూడా ఆక్రమణదారుల చెరలో ఉండ కుండా, మొత్తం ప్రభుత్వ భూమిని బయటకు తీస్తామన్నారు. కాలువల్లో పూడిక తీస్తున్నామని, అన్ని కాలువల పూడిక తీయడం జరుగుతుందన్నారు. జగనన్న లే-అవుట్‌లో భారీగా అవినీతి జరిగి ఉందని, ఇంట్లో ఉండే ప్రతిఒక్కరీ పేరుపై ఇళ్ల స్థలాలు కేటాయించి ఉన్నారని తెలిపారు. అన్నింటిపై విచారణ చేపడుతామని, ప్రతిఒక్క అవినీతి బాగోతాన్ని బయటకు తీస్తామని తెలిపారు.

'టీం సేవియర్స్' ప్రణీత్‌కు జాతీయ అవార్డు



అవార్డును అందజేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-కావలి

కావలి పట్టణానికి చెందిన ప్రముఖ స్వచ్ఛంద సేవాసంస్థ "సేవియర్స్ వాలంటరీ ఆర్గనైజేషన్" వ్యవస్థాపకుడు నల్లిపోగు ప్రణీత్ జాతీయ పురస్కారాన్ని అందుకున్నారు. భారతీయ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ (బిహెచ్ఆర్‌సి) వ్యవస్థాపక దినం సందర్భంగా సోమవారం తమిళనాడులోని ప్రముఖ పర్యాటక కేంద్రం ఊటీలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రణీత్‌కు రాష్ట్రీయ సమాజ్ సేవాఅవార్డు అందజేశారు. ఈ అవార్డుకు దేశవ్యాప్తంగా నలుగురిని ఎంపిక చేయగా, వారిలో ప్రణీత్ ఒకడు కావడం విశేషం. ఈ పురస్కారాన్ని స్ప్రింగ్ డే యూనివర్సిటీ ఆచార్యులు డాక్టర్ జేమ్స్, ప్రొఫెసర్ పార్థసారథి చేతుల మీదుగా అందజేశారు. ప్రణీత్ 2018వ సంవత్సరంలో విద్యార్థిగా ఉన్నప్పుడు సేవియర్స్ వాలంటరీ ఆర్గనైజషన్ స్థాపించారు. టీం సేవియర్స్‌గా గుర్తింపు పొందిన ఈ సంస్థ ద్వారా పేద రోగుల సహాయార్థం దాదాపు 80 లక్షల రూపాయలు క్రౌడ్ ఫండింగ్ ద్వారా సేకరించి వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. అనేక మెగారక్తదాన శిబిరాలు నిర్వహించి, రక్త సేకరణ విభాగంలో రెడ్‌క్రాస్ ద్వారా రాష్ట్ర గవర్నర్ బంగారు పతకాన్ని పొందారు. ప్రతీరోజూ అభాగ్యులకు ఆహార పదార్థాల వితరణ, తరచుగా మహిళా సాధికారిత, కెరీర్ గైడెన్స్ అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఈ సంస్థలో దాదాపు 200మంది సభ్యులున్నారు. ఈ సందర్భంగా ప్రణీత్ మాట్లాడుతూ మద్య నియంత్రణ శాఖ కానిస్టేబుల్‌గా పని చేస్తున్న తన తండ్రి నల్లిపోగు ప్రభాకర్, తల్లి విజయభారతి బాల్యం నుండి ప్రముఖ హీరో, సాధారణ కానిస్టేబుల్ కుమారుడు, ప్రస్తుత డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ గురించి చెబుతూ, వారిలాగే స్వయం కృషితో ఎదగాలని, సమాజ సేవకు అంకితం కావాలని బోధించే వారన్నారు. అదే స్ఫూర్తితో తాను సేవా కార్యక్రమాలలో నిమగ్నమయ్యానన్నారు. తనను ప్రోత్సాహిస్తున్న కావలి ప్రజలకు, టీం సేవియర్స్ సభ్యులకు ఈ పురస్కారాన్ని అంకితం చేస్తున్నట్లు తెలిపారు.

సిఎం ఫొటో తప్పనిసరి

ప్రజాశక్తి-అనంతసాగరం

మండలంలోని సచివాలయాలు, ప్రభుత్వ కార్యాలయాల్లో ముఖ్యమంత్రి, డిప్యూటీ సిఎం ఫొటోలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని ఎంపిడిఒ తాజ్ మన్సూర్ తెలిపారు. సిఎం, డిప్యూటీ సిఎం సచివాలయం లాగిన్‌లో డౌన్లోడ్ చేసుకోవాలని ఆయన తెలిపారు.

డిగ్రీ అడ్మిషన్లు ప్రారంభం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

డిగ్రీ ప్రథమ సంవత్సరానికి అడ్మిషన్లు జరుగుతున్నాయని డాక్టర్ ఎస్ఆర్‌జె డిగ్రీ కాలేజీ ప్రిన్సిపల్ జి.వరకుమారి తెలియజేశారు. ఇంటర్మీడియట్ పాసైన విద్యార్థిని విద్యార్థులు ఆన్‌లైన్ ద్వారా కానీ కళాశాల ఆఫీసు ద్వారా కానీ జూలై 20వ తేదీ లోపు అప్లై చేసుకోవాలని కోరారు. తమ కళాశాలలో బిఎలో స్పెషల్ తెలుగు ఎకనామిక్స్, హిస్టరీ, పొలిటికల్ సైన్స్, బికామ్ కంప్యూటర్స్, బిఎస్‌సిలో కంప్యూటర్ సైన్స్ మ్యాథమెటిక్స్, ఫిజిక్స్, బయోటెక్నాలజీ, జువాలజీ, కెమిస్ట్రీ, బిఎస్‌సి ఒకేషనల్‌లో డైరీ టెక్నాలజీ, ఎఐసిటిఇ అప్రూవ్డ్ పొందిన బిసిఎ, బిబిఎ, బిఎంసిలో చేరాలని కోరారు. కళాశాలలో ఎన్‌సిసి, ఎన్ఎస్ఎస్ సౌకర్యం కూడా కలదన్నారు. అడ్మిషన్ల కోసం ఫోన్ 9490076363, 7382405688, 8985269855, 9121690446 నెంబర్లు సంప్రదించాలన్నారు.

పెయింటింగ్ కోర్సులకు ఉచిత శిక్షణ

ప్రజాశక్తి-ఉదయగిరి

నిరుద్యోగ యువతీ యువకులకు న్యాక్ ఆధ్వర్యంలో పెయింటింగ్ కోర్సులో ఉచితంగా శిక్షణ ఇస్తున్నట్లు నిర్వాహకులు లక్కినేని ప్రకాష్‌రావు సోమవారం ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెయింటింగ్ డ్రాయింగ్ లెటర్ రైటింగ్ ఫిగర్ వర్క్‌లో శిక్షణ ఇవ్వబడుతుందని శిక్షణ అనంతరం ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. ఆసక్తి కలిగిన యువతీ యువకులు ఫోన్ 9177327797 నెంబర్‌కు సంప్రదించి పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు.

కుష్టువ్యాధి నిర్మూలనపై సమావేశం

ప్రజాశక్తి-జలదంకి

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల స్థాయి అధికారులతో కుష్టు వ్యాధి నిర్మూలనపై డాక్టర్ ఏ శ్రీనివాసులు అధ్యక్షతన సమన్వయ సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ రామచంద్రయ్య, స్త్రీ శిశుసంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ సిహెచ్. పద్మజ కుమారి, గట్టుపల్లి ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ అమ్రిన్, హెల్త్ ఎడ్యుకేటర్ హరిప్రసాద్, హెల్త్ సూపర్‌వైజర్లు వెంకటేశ్వర్లు, సతీష్, శోభారాణి పాల్గొన్నారు.

టిఫిన్ సెంటర్ ప్రారంభం

ప్రజాశక్తి-కావలి

కావలి జనతాపేటలో బ్రిడ్జి సెంటర్లో సోమవారం శ్రీనివాస టిఫిన్ సెంటర్‌ను జనసేన జిల్లా కార్యదర్శి సమ్మను వెంకటసుబ్బయ్య రిబ్బన్ కటింగ్ చేసి, ప్రారంభించారు. సమ్మను వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ ప్రశాంత్‌కు చెందిన శ్రీనివాస టిఫిన్‌సెంటర్ దినదినం అభివృద్ధి చెందుతూ, మంచిపేరు తెచ్చుకోవాలని, ఆర్థికంగా ఎదగాలని కోరారు. గాదేమణి, ప్రశాంత్, క్రాంతి, భాస్కర్, పృథ్వీ, వెంకటేశ్వర్లు, లెక్చరర్ సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

న్యాయ విజ్ఞాన సదస్సు



మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జీ ఎం.శోభ

ప్రజాశక్తి-కావలి

కావలి మండల న్యాయ సేవాధికారిక సంస్థ (లోక్ అదాలత్) ఆధ్వర్యంలో కావలి న్యాయవాద గుమాస్తాల హాల్లో న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన లోక్‌అదాలత్ చైర్మన్, సీనియర్ సివిల్ జడ్జి ఎం.శోభ మాట్లాడుతూ "హెల్మెట్ వాడకం"పై అవగాహన కల్పించారు. అలాగే ఆమె మాట్లాడుతూ వాహనదారులు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని, హెల్మెట్ వాడకం వల్ల ప్రాణ రక్షణ, తలకు గాయాలు వంటి వాటిని రక్షించుకోవచ్చని, అలా బైక్‌లపై వెళ్లే వారు హెల్మెట్ ధరించాలని లేనియెడల జరిమానా విధిస్తారని తెలిపారు. కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి ఇ.సుధాకర్, స్పెషల్ మేజిస్ట్రేట్ పి.పరుసురాం, న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు కె.సురేంద్రరెడ్డి, కార్యదర్శి ఎం.జయప్రకాశ్, లీగల్ ఎయిడ్ మెంబర్ ఐ.సాయి ప్రసాద్, లోక్ అదాలత్ మెంబర్ ఎం.మాల కొండా రెడ్డి, న్యాయవాదుల గుమాస్తాల సంఘం అధ్యక్షుడు నాగరాజు, సెక్రెటరీ కొండయ్య సీనియర్, జూనియర్ గుమాస్తాలు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.



సిసిఆర్‌సిలపై అవగాహన సదస్సు

ప్రజాశక్తి-వరికుంటపాడు

ఖరీఫ్ - 2024 వ్యవసాయ సీజన్ ప్రారంభం కావడంతో కౌలు పొలం సాగు చేసుకుంటున్న వాస్తవ సాగుదారులను గుర్తించి అటువంటి వారికీ సిసిఆర్‌సి పంటసాగు ధ్రువీకరణ పత్రాలను అందించడానికి సోమవారం అధికారులు మండలంలోని సచివాలయాల్లో అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ అరుణాదేవి మాట్లాడుతూ పంటసాగు చేసే రైతులందరూ కౌలుకార్డులు పొందాలన్నారు. తద్వారా ప్రభుత్వం అందించే రాయతీలు, పంట నష్టం, బ్యాంకు రుణాలు, రైతు భరోసా పొందే అవకాశం ఉందన్నారు. వ్యవసాయ అధికారి రవికుమార్, సర్పంచ్ దిలీప్ కుమార్, విఆర్ఒ శేషారెడ్డి, విఎఎ చంద్రశేఖర్ పాల్గొన్నారు.



కౌలు కార్డుకు దరఖాస్తు చేసుకోండి

ప్రజాశక్తి-కోవూరు

పంటసాగు హక్కుపత్రాలు వల్ల కౌలురైతులకు బహుళ ప్రయోజనాలు పొందే అవకాశాలున్నాయి కౌలు రైతులందరూ గుర్తింపు కార్డు కోసం దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారిని సిహెచ్ఎస్ లక్ష్మి సూచించారు. మండలంలోని ఆలూరుపాడు, గుండాలమ్మపాలెం రైతులకు సోమవారం పంట సాగుదారు హక్కు ధ్రువీకరణ పత్రంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రకృతి వైఫల్యాలు వల్ల పంట నష్టం జరిగితే రైతుతో పాటు కౌలు రైతు నష్టపోతారని తెలిపారు. దానిని నివారించడానికి పంట సాగు హక్కు పత్రం ఇస్తామన్నారు. కౌలు పత్రం వల్ల సుఖీభవ సిఎం కిసాన్ పంటల బీమా పంట నష్టపరిహారం సున్నా వడ్డీ ధాన్యం పండించిన తర్వాత కొనుగోలు కేంద్రాలలో అమ్ముకునే వీలుంటుందని తెలిపారు. కౌలు కార్డుకు దరఖాస్తు చేసుకునే రైతులు భూ యజమాని ఆధార్ కార్డు వన్‌బి అడంగల్ పట్టాదారు పాస్ పుస్తకం జెరాక్స్ ఫోన్ నెంబర్ ఫొటో కౌలురైతు ఆధార్ కార్డు తీసుకొని రైతుసేవా కేంద్రాలను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారిణి సి హెచ్ ఎస్ లక్ష్మి, ఎఇఒఎ అనూష, పంచాయతీ కార్యదర్శి విజయలక్ష్మి, అంకమ్మ రాణి విఆర్ఒ, విఎఎ ప్రభావతి, నాయకులు అమరేందర్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.